సంపుటి :02 సంచిక :273 పేజీలు :06

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

బుధవారం 07, జనవరి 2026



## సాయుధ పోలీసుల పనితీరు అభినందనీయం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

2

## ఏసీబీకి చిక్కిన ఎంపీడీవో

- భవన నిర్మాణ అనుమతులకు రూ.లక్ష డిమాండ్
- ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి ద్వారా మధ్యవర్తిత్వం
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు
- రూ.లక్ష తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ

2



## సీఎం సోదరుడు కొండల్‌రెడ్డికి నోటీసులు

- నాడు తన ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ గుర్తింపు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం
- రేపు సిట్ ఎదుట హాజరుకానున్న కొండల్‌రెడ్డి
- మునుగోడు ఉప ఎన్నికల నాటి సంభాషణలపై సిట్ ఆరా

2




## భూగర్భ డ్రైనేజీకి
# వారం లోపు టెండర్లు

### రూ.4 వేలకు పైగా కోట్లతో పనులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్

వరంగల్ మహానగర రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం భారీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. నగర ప్రజల దశాబ్దాల కల అయిన భూగర్భ డ్రైనేజీ (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) నిర్మాణానికి వారం రోజుల్లోపు టెండర్లు పిలవనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. బుధవారం హన్మకొండ కలెక్టరేట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే రూ.4 వేల కోట్లకు పైగా నిధులతో ఈ పనులకు ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చిందని, గడువులోగా పనులు పూర్తి చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

— అక్షర దర్బార్, హన్మకొండ



2

- రూ. 570 కోట్లతో తాగునీటి సరఫరా పనులకు త్వరలోనే టెండర్లు.
- సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం మరికొద్ది నెలల్లోనే పూర్తి.
- ఎయిర్ పోర్ట్ భూసేకరణను వేగవంతం చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు.
- క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు డీపీఆర్ సిద్ధం.
- 18న మేడారంలో సీఎం బస
- జాతర పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రాక




## 26 మంది మావోయిస్టుల లొంగుబాటు

వీరిలో 13 మంది తలలపై రూ.64 లక్షల రివార్డు

- లొంగిపోయిన వారిలో ముగ్గురు పార్టీ అగ్రనేతలు
- ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున తక్షణ సాయం
- వివరాలు వెల్లడించిన సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్

› 04

## మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు

2




- అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్
- 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా ప్రచురించాలని ఆదేశం
- 16న తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచన

# మేడారం అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- మంత్రి సీతక్క
- పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి



అక్షర దర్బార్ , ములుగు జిల్లా ప్రతినిధి: సమ్మక్క–సారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో మేడారంలో జరుగుతున్న అభివృద్ధి, సౌకర్యాల పనులను వేగవంతం చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. బుధవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారంలో శ్రీ సమ్మక్క–సారలమ్మ దర్శనం చేసుకున్న మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కెకాన్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రాలతో కలిసి మేడారం మ్యూజియం, చిలకలగుట్ట, ఊరట్టం కాజ్‌వే, జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శుక్రవారం లోపు ఆర్చ్ పిల్లర్లు సహా సంబంధిత నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సభ నిర్వహణకు అవసరమైన స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనాలు కల్పించాలని, ప్రతి పనిని గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి కావాలని, భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రేపు 'అడవిగన్న ములుగు' పాట ఆవిష్కరణ

అక్షర దర్బార్, ములుగు జిల్లా ప్రతినిధి: ఈ నెల 8వ తేదీ గురువారం పత్తిపల్లి రోడ్డులోని రామాలయం టెంపుల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న 'అడవిగన్న ములుగు' పాట ఆవిష్కరణ సభను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థి మేధావులు, ఉద్యమకారులు, ప్రజా కుల సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కళా సంఘ అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రకృతి, పర్యాటకం, విప్లవ చరిత్రకు నిలయమైన ములుగు నేపథ్యాన్ని ప్రతిబింబించేలా స్థానిక కళాకారులు పాడిన తొలి జిల్లా పాట విడుదల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చరిత్రను వెలికి తీయడం, దాన్ని రికార్డు చేసి ప్రపంచానికి పరిచయం చేయడం కళాకారుల బాధ్యత అని అన్నారు. ఈ సంకల్పంతోనే ములుగు జిల్లాను పాట రూపంలో ప్రజల ముందుకు తీసుకువస్తున్నామని చెప్పారు. గీత రచయిత రమేష్ చంద్ర గడ్డం రచించిన ఈ పాటను ఎనిమిది మంది స్థానిక కళాకారులు పాడగా, భరత్ మేకల సంగీతం అందించారు. తిరుగుబాటు గుణమున్న ములుగు గడ్డపై కళాభిమానులు, కళాపోషకులు ఈ పాటను ఆదరించాలని, 8వ తేదీన జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాగుల శంకర్, గోల్కొండ బుచ్చన్న, పొలిపాక యాకయ్య, ఎండి రహీమొద్దీన్, రేలా కుమార్, మోతె రమేష్, పత్తిపల్లి రాజేందర్, పాట నిర్మాత కోరె అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## చెక్కులు పంపిణీ

అక్షర దర్బార్, నల్లబెల్లి: నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామంలో సీఎం సహాయ నిధి (CMRF) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గాదె కరుణాకర్, మంద లింగారెడ్డి, అంబర కొండ రాజు, గద్దల సురేష్ భయ్యా కుమార్, గాదె మహేందర్, సండే సరి బాలరాజు, తూముల రవి, గౌడ గాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో బాకీ కార్డుల పంపిణీ



అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని 12వ వార్డులో బుధవారం బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఎంత మొత్తంలో బాకీలు పెండింగ్‌లో ఉన్నాయో వివరిస్తూ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.60 వేల బాకీ ఉందని తెలిపారు. అలాగే వృద్ధులు, వితంతువులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున బాకీ పడిందన్నారు. వికలాంగులకు రూ.70 వేల బాకీ ఉండగా, రైతులకు ప్రతి ఎకరాకు రూ.20 వేల మేర ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గంటా కళావతి, బాలాజీ కోటి, దంచానల గణేష్, కుంటామల్ల లక్ష్మణ్ పాల్గొన్నారు. అలాగే 12వ వార్డు ఇన్‌చార్జి, దామెర బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గందు రామకృష్ణ (రాము), చింతం రాజేష్, కొమ్ము రాజు తదితరులు హాజరయ్యారు.

## మిల్లింగ్ చేయని యాసంగి ధాన్యం

అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండల కేంద్రంలో కొన్ని రైస్ మిల్లుల కాంట్రాక్టర్లు యాసంగి సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ ధాన్యాన్ని ఇప్పటికీ మిల్లింగ్ చేయకుండా పెండింగ్‌లో ఉంచినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మిల్లుల ద్వారా ధాన్యాన్ని మరాడించి సరఫరా చేయాల్సి ఉండగా, కొంత ధాన్యం మిల్లుల్లోనే నిల్వ ఉన్నట్లు చూపిస్తూ అనుమానాలకు తావిస్తున్నట్లు తెలుస్తోంది. నిజంగా ఆయా మిల్లుల్లో ధాన్యం ఉందా? లేక తప్పుడు రికార్డులు సృష్టించారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. యాసంగి ధాన్యం ఇంకా పెండింగ్‌లో ఉన్నప్పటికీ, అదే మిల్లర్లకు వానాకాలం సీజన్‌కు సంబంధించిన అనుమతులు మంజూరు చేసినట్లు సమాచారం. ఎవరి వద్ద ఎంతమేర యాసంగి ధాన్యం పెండింగ్‌లో ఉందన్న పూర్తి వివరాలు తదుపరి సంచికలో వెల్లడించనున్నట్లు తెలిసింది.

## మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలి

- క్లీన్ స్వీప్ దిశగా పనిచేయాలి
- రెడ్యా నాయక్, నవీన్ రావు



అక్షర దర్బార్, మరిపెడ: రాబోయే మరిపెడ మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ లక్ష్యంగా కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని మాజీ మంత్రి డి.ఎస్. రెడ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు పిలుపునిచ్చారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రెడ్యా నాయక్ మాట్లాడుతూ, కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొంటూ, గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రత్యర్థుల అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని తెలిపారు. గుడిపూడి నవీన్ రావు మాట్లాడుతూ, ప్రతి వార్డును ఒక యూనిట్‌గా తీసుకుని పనిచేయాలని, ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. సమావేశంలో డి.ఎస్. రవిచంద్ర, ఆయుబ్ పాషా, గంట్ల మహిపాల్ రెడ్డి, పానుగోతు వెంకన్న, ఉప్పల సతీష్, సయ్యద్ లతీఫ్ పాల్గొన్నారు.



## చిట్యాల సర్పంచ్, ఉపసర్పంచ్ కు సన్మానం

అక్షర దర్బార్, చిట్యాల : ఇటీవల జరిగిన ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన చిట్యాల సర్పంచ్ తౌటమ్ లక్ష్మీ అంతయ్య, ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్‌లను బుధవారం చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, కళాశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తన పరిధిలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వజ్యోతి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం: తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా నేత కొరసా వంశీ మండల కేంద్రంలోని విశ్వజ్యోతి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని హెచ్చరించారు.వంశీ తెలిపారు, పేద విద్యార్థులను చలగాటం చేస్తున్న పాఠశాల యజమాన్యం అధికార సూచనలను పట్టించుకోవడంలేదు. అధికారులు చర్య తీసుకోకపోతే, భవిష్యత్తులో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులతో ఎంఈఓ కార్యాలయం చర్యలు తీసుకుంటుందన్నారు.

## అంగన్వాడీ సేవలు అర్హులందరికీ అందాలి



అక్షర దర్బార్, చిట్యాల : అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని చిట్యాల సర్పంచ్ తౌటమ్ లక్ష్మీ అంతయ్య అంగన్వాడి టీచర్లు, అధికారులను కోరారు. బుధవారం చిట్యాల మండల కేంద్రంలోని నాల్గవ, ఐదవ అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు భాగ్యలక్ష్మి, జ్యోతిల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు స్థానిక సర్పంచ్ లక్ష్మీతో పాటు ఐసీడీఎస్ సూపర్వైజర్ జయప్రద పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సూపర్వైజర్ ఆధ్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్, తౌటమ్ నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# భూగర్భ డ్రైనేజీకి
# వారం లోపు టెండర్లు

- రూ.4 వేలకు పైగా కోట్లతో పనులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్
- రూ.570 కోట్లతో తాగునీటి సరఫరా పనులకూ టెండర్లు పిలుస్తాం
- అతికొద్ది నెలల్లోనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తి
- ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికీ బ్యాలెన్స్ భూసేకరణ చేస్తాం
- భద్రకాళి టెంపుల్ మాడవీధుల పనుల పూర్తికి చర్యలు
- ఎయిర్ పోర్ట్ భూసేకరణకు కష్టపడిన కలెక్టర్ బృందానికి అభినందనలు
- క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు డీపీఆర్
- మేడారం అభివృద్ధి పనులు 95 శాతం పూర్తి
- 18న మేడారంలో సీఎం బస.. 19న పునరుద్ధరణ పనుల ప్రారంభం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

అక్షరదర్బార్, హనుమకొండ : వరంగల్ మహానగరంలో ఫేజ్ – 1 ద్వారా చేపట్టే భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు వారం రోజుల్లోపు టెండర్లు పిలుస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే వరంగల్ నగరంలో రూ.4 వేల కోట్లకు పైగా నిధులతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టేందుకు తమ ప్రభుత్వం అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇచ్చినట్లు చెప్పారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై సమీక్ష సమావేశం జరిగింది. జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజు, మురళీనాయక్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర హౌసింగ్ పీడీ విపి గౌతమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని కలెక్టర్లు డాక్టర్ సత్యశారద, స్నేహ శబరిష్, రాహుల్ శర్మ, షేక్ రిజ్వాన్ భాషా, అద్వైత్ కుమార్, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ గృహాలు, భూభారతి, యూరియా, ధాన్యం సేకరణ, ఎయిర్ పోర్ట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్ రింగ్ రోడ్డు, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్, భద్రకాళి టెంపుల్ మాడవీధులు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వరద నివారణ పనులు తదితర అంశాలపై జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష జరిపారు. అనంతరం మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.

### - నిధులు ఎన్ని ఖర్చయినా..

హైదరాబాద్ తర్వాత వరంగల్ ను అభివృద్ధి చేయాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని మంత్రి పొంగులేటి చెప్పారు. వరంగల్ ను హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా తమ ప్రభుత్వం చూస్తుందని, ఈ మేరకు అన్ని రకాల మాలిక వసతులు కల్పిస్తామని అన్నారు. నిధులు ఎన్ని ఖర్చయినా పారదర్శకంగా వరంగల్ లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్ట్ భూసేకరణ జిల్లా కలెక్టర్ టీం కష్టపడి పూర్తి చేసిందని, ఈ మేరకు ఆ బృందానికి అభినందనలు తెలిపారు. వరంగల్ మహానగరంలో రూ.560 నుంచి రూ.570 కోట్లతో తాగునీటి సరఫరా పనుల టెండర్లు కూడా పిలుస్తామని చెప్పారు. అతి కొద్ది నెలల్లోనే వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేయాలనే దిశలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రింగ్ రోడ్డు నిర్మాణం కోసం భూసేకరణ కొంత పూర్తయిందని, బ్యాలెన్స్ ఉన్న భూసేకరణ పూర్తి చేస్తామని చెప్పారు. భద్రకాళి మాడవీధులతోపాటు పునరుద్ధరణ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్రికెట్ స్టేడియం, స్పోర్ట్ స్కూల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు డిపిఆర్ తయారీకి ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పొంగులేటి చెప్పారు.

### - మేడారం పనులు 95 శాతం పూర్తి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటికే 95 శాతం పూర్తయినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. రూ.250 నుంచి రూ.300 కోట్లు ఖర్చుపెట్టి మేడారంలో అద్భుతంగా పునరుద్ధరణ పనులు చేయటం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఈ నెల 18న సాయంత్రం మేడారం చేరుకుని రాత్రి అక్కడే బస చేస్తారని, 19న ఉదయం మేడారంలో గద్దెల, ఆలయ ప్రాంగణం పనులను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని ఆయన ప్రకటించారు. వన దేవతలకు రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా భక్తులు ఉన్నారని, జాతరకు ముందు ఆ తర్వాత భక్తులు సమ్మక్క సారలమ్మను దర్శనం చేసుకోవచ్చని చెప్పారు. మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ మేడారం జాతర నిర్వహణ కోసం ఆరు నెలల క్రితమే ప్రభుత్వం రూ.100 కోట్లతో పనులు చేపట్టిందని అన్నారు. గద్దెలు, ఆలయ ప్రాంగణం పునరుద్ధరణ పనులు కూడా తుది దశకు చేరాయని, ఈనెల 19 ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని చెప్పారు.

# సీఎం సోదరుడు కొండల్ రెడ్డికి నోటీసులు

- నాడు తన ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ గుర్తింపు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం
- రేపు సిట్ ఎదుట హాజరుకానున్న కొండల్ రెడ్డి
- మునుగోడు ఉప ఎన్నికల నాటి సంభాషణలపై సిట్ ఆరా

అక్షరదర్బార్, హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను మరింత వేగవంతం చేసింది. దీనిలో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డికి అధికారులు నోటీసులు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న తరుణంలో కొండల్‌రెడ్డి ఫోన్‌పై నిఘా విభాగం ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్ ఆధారాలు సేకరించింది. ఈ నేపథ్యంలో బాధితుడిగా ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేసేందుకు గురువారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కార్యాలయానికి రావాలని కోరింది. మరోవైపు ఈ కేసులో రాజకీయ కోణాలను విశ్లేషించే క్రమంలో మాజీ ఎమ్మెల్యేలకు కూడా నోటీసులు అందాయి. బీఆర్ఎస్ నాయకులు, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో పాటు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లను విచారణకు రావాలని సిట్ ఆదేశించింది. మునుగోడు ఉప ఎన్నికలు, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వీరు నిందితులైన ఎస్ఐబీ మాజీ అధికారులతో జరిపిన సంభాషణలపై సిట్ వద్ద పక్కా ఆధారాలు ఉన్నట్లు సమాచారం. రాజకీయ లబ్ధి కోసం జరిగిన ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న అసలు సూత్రధారుల వివరాలను వీరి ద్వారా రాబట్టాలని అధికారులు భావిస్తున్నారు ఎమ్మెల్సీ నవీన్‌రావు తండ్రి కొండలరావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమారుడు సందీప్‌రావును బుధవారం విచారణకు రావాలని నోటీసులు ఇచ్చినా వారు రాలేదు. అనారోగ్యం కారణంగా తాను కార్యాలయానికి రాలేనని, అవసరమైతే తన నివాసంలోనే విచారణకు సహకరిస్తానని కొండలరావు అధికారులకు సమాచారం అందించారు.

# ఏసీబీకి చిక్కిన ఎంపీడీవో

- భవన నిర్మాణ అనుమతులకు రూ.లక్ష డిమాండ్
- ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి ద్వారా మధ్యవర్తిత్వం
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు
- రూ.లక్ష తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ

అక్షరదర్బార్, రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలో ముగ్గురు అధికారులు లంచం తీసుకుంటూ ఏసీబీ వలకు చిక్కారు. భవన నిర్మాణానికి సంబంధించిన అనుమతుల విషయంలో ఎంపీడీవో సుమతి భారీగా లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడి రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీని ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. బాధితుడి నుంచి బుధవారం ఆమె రూ.లక్ష తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ వ్యవహారంలో ఎంపీడీవోతో పాటు ఎంపీవో తేజ్ సింగ్, ఈదులపల్లి పంచాయతీ కార్యదర్శి చెన్నయ్య కూడా భాగస్వాములని, లంచం కోసం వీరిద్దరూ మధ్యవర్తిత్వం చేశారని విచారణలో తేల్చారు.నిందితులు ముగ్గురూ కలిసి నగదు తీసుకుంటున్న సమయంలో అధికారులు వారిని చుట్టుముట్టి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# సాయుధ పోలీసుల పనితీరు అభినందనీయం

### - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ పోలీసుల పనతీరు అభినందనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఆయన సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగాన్ని తనిఖీ చేశారు. పోలీస్ పరేడ్ మైదానంకు చేరుకున్న సీపీకి ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ అధికారులు పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాయుధ పోలీసులు నిర్వహించిన పోలీస్ పరేడ్‌ను సీపీ తిలకించారు. అనంతరం పోలీస్ కమిషనర్ సిబ్బందికి అయుధాలపై ఉన్న పరిజ్ఞానం, వాటిని వినియోగించే పద్ధతులు, సిబ్బంది నిర్వహించే అయుధ పరేడ్, వ్యాయామం, యోగా మొదలైనవి పరిశీలించి ఈ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి క్షేత్ర స్థాయిలోనే రివార్డులను ప్రకటించారు. వీటితో సీపీ డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజబుల్, మోటార్, అయుధగారం విభాగాల పనితీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి సిబ్బంది పనితీరుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు

- అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్
- 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా ప్రచురించాలి
- 16న తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచన

అక్షరదర్బార్, హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నది. తాజాగా బుధవారం ఈనెల 12న తుది ఓటర్ల జాబితాను ప్రచురించాలని మున్సిపల్ కమిషనర్లకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఎస్ఈసీ కౌముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. 13న పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా ప్రచురణతోపాటు టీ–పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. 16న ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రచురించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సుల అంచనా వేసి, అవసరమైన సామగ్రిని సిద్ధం చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారుల నియామక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్ టీ బృందాల నియామకం కూడా త్వరలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కాగా, ఫిబ్రవరిలో జరిగే ఎన్నికలకు ఈనెల 20న నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది.



# కలెక్టర్ ఆదేశాలు పాటించాలి

అక్షర దర్బార్, నాగూరు వెంకటాపురం: వెంకటాపురం మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలను కచ్చితంగా పాటిస్తూ 1/70 ఎల్‌టీఆర్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు. బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలో నిర్వహించిన గొండ్వాన సంక్షేమ పరిషత్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వెంకటాపురం (జెడ్) గ్రామ కంఠం భూముల్లో గిరిజనేతరులు అక్రమ క్రయ విక్రయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంపై గొండ్వాన సంక్షేమ పరిషత్ పత్రికా ప్రకటన ఇవ్వగా, జిల్లా కలెక్టర్ స్పందించి రెవెన్యూ శాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇందుకు గాను జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను మండల రెవెన్యూ, పంచాయతీ అధికారులు కచ్చితంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పూనెం ప్రవీణ్, సాగర్, దిలీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి




అక్షర దర్బార్, నాగూరు వెంకటాపురం: పీడిత, తాడిత, పేద ప్రజలు, హరిజన, బడుగు బలహీన వర్గాల సమస్యలపై గత వంద సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అని ఆ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు తెలిపారు. జనవరి 18వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించను న్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై మహాసభలను జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై పోరాటం చేసే సీపీఐ మహాసభకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని ఆయన కోరారు.



# మృతుడి కుటుంబానికి శంకర్ గౌడ్ పరామర్శ..

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం నవాబుపేట గ్రామానికి చెందిన ఒర్సు కొమరయ్య అకాలమరణం చెందిన విషయం తెలుసుకున్న బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి బొమ్మ శంకర్ గౌడ్ బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు వాలబోజు నరేష్, వర్లపెల్లి భద్రయ్య పాల్గొన్నారు.

# కవితను కించపరచడం సరికాదు



- ప్రభుత్వ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- జాగృతి నేత అమ్మ అశోక్

అక్షర దర్బార్, పరకాల: తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను కించపరిచే విధంగా వాట్సప్ స్టేటస్‌లు పెట్టడం సరికాదని జాగృతి రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా, ఆరోగ్య శాఖలో పనిచేస్తూ ఈ తరహా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి కవితక్కపై అవమానకర వ్యాఖ్యలతో స్టేటస్‌లు పెట్టిన హయగ్రీవాచారి అనే ఉద్యోగిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వ్యక్తిగత అభిప్రాయాలను సామాజిక మాధ్యమాల్లో హద్దులు దాటి వ్యక్తపరచడం తగదని అమ్మ అశోక్ స్పష్టం చేశారు.



# 26 మంది మావోయిస్టుల లొంగుబాటు

- వీరిలో 13 మంది తలలపై రూ.64 లక్షల రివార్డు
- లొంగిపోయిన వారిలో ముగ్గురు పార్టీ అగ్రనేతలు
- ఒక్కొక్కరికీ రూ.50 వేల చొప్పున తక్షణ సాయం
- వివరాలు వెల్లడించిన సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్




అక్షరదర్బార్, రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో బుధవారం ఏకంగా 26 మంది మావోయిస్టులు లొంగిపోయారు.లొంగిపోయిన వారిలో 13 మంది మావోయిస్టులపై రూ.64 లక్షల రివార్డు ఉంది. పార్టీ అగ్రనేత పార్టీ డిప్యూటీ కమాండర్ లాలీ అలియాస్ ముచాకీ ఆయతే, ప్లాటూన్ కమాండర్ హెమ్లా లఖ్మా అగ్రనేతలు ఉన్నారు. వీరు 2017లో కోరాపుట్లో జరిగిన ఐఈడీ పేలుడు, 2020 నాటి మిన్పా అడవుల్లో జరిగిన దాడుల్లో క్రియాశీల పాత్ర పోషించినట్లు పోలీసులు గుర్తించారు. అలాగే 22 మంది జవాన్ల మృతికి కారణమైన 2021 టేకుల గూడెం ఘటనలో పాల్గొన్న ముచాకీ సందీప్ అలియాస్ హిద్మా కూడా లొంగిపోయిన వారి జాబితాలో ఉన్నారు. మావోయిస్టుల అగ్రశ్రేణి విభాగమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) బెటాలియన్-1 కు సుక్మా జిల్లాలో ఈ పరిణామం కోలుకోలేని దెబ్బ అని అధికారులు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 'పూనా నార్కోంన' పునరావాస పథకాలకు ఆకర్షితులైన మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలుస్తున్నారని పోలీసులు తెలిపారు. మిగిలిన వారిని కూడా లొంగిపోయేలా చేసేందుకు వారి కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించా రు.ప్రస్తుతం సుక్మా జిల్లాలో మావోయిస్టుల ఉనికి నామమాత్రంగా మారిందని, మిగిలిన కొద్దిమంది సభ్యులు సరిహద్దు అటవీ ప్రాంతాలకు పారిపోయారని ఎస్పీ కిరణ్ చవాన్ వెల్లడించారు. లొంగిపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తక్షణ 50,000 రూపాయల నగదును అందజేసింది. 2025 నాటి కొత్త పునరావాస విధానం ప్రకారం వీరికి గృహ నిర్మాణం, ఉపాధి శిక్షణ, ఉచిత విద్య వంటి సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.



# గ్రంథాలయానికి పక్కా భవనం

- జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ కోటగిరి రాజబాబు
- చిట్యాల గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ కోటగిరి రాజబాబు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని వసతులు, పాఠ్యపుస్తకాలు, దినపత్రికలు, పాఠకులకు అవసరమైన పుస్తకాలు, ఇతర సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. గ్రంథాలయానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో త్వరలో పక్కా భవన నిర్మాణం చేపడతామని తెలిపారు. అలాగే నిరుద్యోగులు, యువత కాంపిటీటివ్ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతామని చెప్పారు. కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, గ్రామపంచాయతీ నాల్గవ వార్డు సభ్యుడు తౌటం నవీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సదస్సు కరపత్రం ఆవిష్కరణ

అక్షర దర్బార్,పరకాల: ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహించనున్న జాతీయ సదస్సు కరపత్రాన్ని బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. బేటి సంతోష్‌కుమార్ సదస్సు ప్రధాన అంశం "నావెల్ ట్రెండ్స్ అండ్ ఛాలెంజెస్ ఇన్ ఎన్విరాన్మెంటల్ సస్టెనబిలిటీ" ప్రాముఖ్యతను విశ్వవిద్యాలయ అధికారులకు వివరించారు. పర్యావరణ సుస్థిరతకు సంబంధించి కొత్త ధోరణులు, సవాళ్లపై అకాడమిక్ స్థాయిలో చర్చ జరగనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డా. ఎ. శ్రీనివాస్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. టి. భీంరావు, కళాశాల స్టాఫ్ సెక్రటరీ డా. ఎలిశాల అశోక్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. జి. రామకృష్ణ, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా. ఆడెపు రమేష్ పాల్గొన్నారు.



## కందగట్ల గణేష్ కు వివేకానంద జాతీయ ఇనిస్పిరేషన్-2026 అవార్డు

అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన కందగట్ల గణేష్ గత మూడు దశాబ్దాలుగా ఆంగ్ల బోధనతో పాటు సామాజిక కార్యక్రమాలు, విస్తరణ ఉపన్యాసాల ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు జీవన విలువలు నేర్పుతూ ప్రేరణగా నిలుస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన తమిళనాడు రాష్ట్రంలోని ఇండియన్ ఫోరం వారు వివేకానంద నేషనల్ ఇన్స్పిరేషన్–2026 అవార్డును ప్రకటించారు. ఈ అవార్డును గణేష్ పనిచేస్తున్న వెల్లిలోని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలకుర్తి శ్రీధర్ చేతుల మీదుగా అందుకున్నారు.



## బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి

అక్షరదర్బార్, శాయంపేట : బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ నేతలు శాయంపేట మండల ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి పల్లె బోయిన అశోక్ ముదిరాజ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొద్దుపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు. కార్యక్రమానికి తీన్మార్ జయ్ మరియు పార్టీ శ్రేణులు కూడా హాజరయ్యారు.

## 75% సబ్సిడీతో వ్యవసాయ పరికరాల

మల్లూర్, అక్షరదర్బార్: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు వినియోగించుకోవాలని బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు అజ్మీరా బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. అద్వాలపల్లి గ్రామ పంచాయతీలో PMKSY (ప్రధాన మంత్రి కృషి సంచాయి యోజన) కింద మంజూరైన వ్యవసాయ పనిముట్లను బుధవారం గ్రామ సర్పంచ్ అజ్మీరా సారక్కతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. బాలాజీ నాయక్ మాట్లాడుతూ, రైతుల పెట్టుబడి భారం తగ్గించేందుకు ప్రభుత్వం 75% సబ్సిడీతో పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. పరికరాల్లో చార్జింగ్ పంపులు, తైవాన్ పంపులు, పరదాలు, మోటార్లు, కల్టివేటర్లు ఉన్నాయి. ఆధునిక పరికరాలతో వ్యవసాయం సులభతరం అవుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రేగా శేఖర్, ఉప సర్పంచ్ బానోతు రాజేందర్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అజ్మీరా శంకర్, యూత్ అధ్యక్షుడు అద్వాల రాజు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



మరిపెడ, అక్షరదర్బార్: రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రాణనష్టాలను నివారించవచ్చని మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం, మండల కేంద్రంలో ప్రత్యేక తనిఖీల్లో, సరైన పత్రాలు లేని వాహనదారులను పట్టుకుని వారిని అవగాహన సదస్సులో భాగంగా రోడ్డు భద్రతా అంశాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. సీఐ పేర్కొన్నారు, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ వంటి పత్రాలను కలిగి ఉండాలి. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కబ్జాకోరల్లో ప్రభుత్వ భూములు

**అధికారులు స్వాధీనం చేసుకోవాలి : సీపీఐ**



అక్షరదర్బార్, కేసముద్రం : రెవెన్యూ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ భూములు మాయం అయ్యాయని సీపీఐ మండల నాయకుడు మంద భాస్కర్ ఆరోపించారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. 2019 నుండి ప్రభుత్వ భూములను ఆక్రమించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, హెచ్చరిక బోర్డులను తొలగించి భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. భూకబ్జాదారులకు రెవెన్యూ శాఖ అధికారులు సహకరించడం వల్లే దర్జాగా భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

## పరామర్శ





అక్షరదర్బార్, మల్లూర్ : మండలంలోని అద్వాలపల్లి గ్రామానికి చెందిన మందరపు పోశయ్య అనారోగ్యంతో మరణించగా, బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్, సర్పంచ్ అజ్మీరా సారక్క బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు రాజేందర్, వార్డు సభ్యులు కొత్తపల్లి తిరుమల–రణధీవ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీరా శంకర్, యూత్ అధ్యక్షుడు అద్వాల రాజు పాల్గొన్నారు.



## ఆ సర్పంచ్ ని పదవి నుంచి తొలగించాలి

**- టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్**

అక్షరదర్బార్, భూపాలపల్లి: కాటారం మండలంలోని గుండ్రాతిపల్లి గ్రామ సర్పంచ్ తోటపల్లి సావిత్రిని తక్షణమే సర్పంచ్ పదవి నుంచి తొలగించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. గుండ్రాతిపల్లి సర్పంచిని తొలగించాలని డిమాండ్ చేస్తూ టీఆర్పీ ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్పీ జిల్లా అధ్యక్షులు రవి పటేల్ మాట్లాడుతూ గుండ్రాతిపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జనరల్ రిజర్వేషన్ కేటాయించబడిందని, అయితే, రెడ్డి (గాండ్ల) కులానికి చెందిన తోటపల్లి సావిత్రి బీసీ కులానికి సంబంధించిన వారు కాకపోయినా, అక్రమంగా బీసీ కుల ధ్రువీకరణ పత్రంను రేగొండ మండలం నుండి పొందినట్లు ఆరోపించారు. ఈ విషయమై తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద కాటారం మండల తహసీల్దార్ కార్యాలయంలో సమాచారం కోరి, మరింత విచారణ చేయగా, రేగొండ మండలం నుండి కుల ధ్రువీకరణ పత్రం జారీ అయినట్లు తెలిసిందన్నారు. ఈ విషయమై రేగొండ మండల తహసిల్దార్ ను ప్రశ్నించగా, స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికీ ఆ కుల ధ్రువీకరణ పత్రం ఎలా జారీ అయ్యిందో వివరాలు కోరుతూ ఆర్టీఐ దరఖాస్తు ఇచ్చినప్పటికీ, సమాచారం ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా తప్పించుకుంటున్నారని అన్నారు. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంపై సమగ్ర విచారణ జరిపించాలని, సంబంధిత రేగొండ తహసిల్దార్, ఆర్ఐ, ఇతర అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బీసీ రిజర్వేషన్ స్థానంలో ఓసీ (రెడ్డి గాండ్ల) కులానికి చెందిన వ్యక్తి అక్రమంగా పోటీ చేసి గెలిచిన తోటపల్లి సావిత్రిని సర్పంచ్ పదవిని వెంటనే రద్దు చేసి, రెండవ స్థానంలో నిలిచిన గోనె ముకుందంను సర్పంచ్గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ పార్టీ జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్ మోటపోతుల సమ్మయ్య కొత్త మహేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 10 వరకు విద్యుత్ పనులను పూర్తి చేయాలి

**- మేడారం జాతర విద్యుత్ పనులపై ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి**



అక్షరదర్బార్, హనుమకొండ: మేడారం జాతరకు విద్యుత్ సరఫరా పనులను జనవరి 10 వరకు పూర్తి చేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశించారు. మేడారంలో జరుగుతున్న విద్యుత్ పనులపై బుధవారం హన్మకొండ, నక్కలగుట్టలోని విద్యుత్ భవన్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ జాతర కొరకు కొత్తగా నిర్మిస్తున్న 33/11 కేవీ నార్లాపూర్ సబ్ స్టేషన్ ను జనవరి 16 వరకు ఛార్జ్ చేయాలని ఆధికారులకు ఆదేశించారు. అలాగే గట్టమ్మ ఆలయం వద్ద కొత్తగా నిర్మిస్తున్న 33/ 11 కేవీ సబ్ స్టేషన్ 20 వరకు పూర్తి చేయాలని అన్నారు. మేడారం పార్కింగ్ స్థలాలలో పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు వివిధ సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్లు 170 వరకు పెట్టడం జరిగిందని, అవసరం మేరకు పెట్టాల్సిన ట్రాన్స్ఫార్మర్ల పనులు పూర్తి చేయాలన్నారు. విద్యుత్ భద్రత దృష్ట్యా ఎల్టి లైన్లలో స్పేసర్ పెట్టాలని కోరారు . ఎక్కడ అంతరాయం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. దాదాపు 500 మంది స్టాఫ్ జాతరలో విధులు నిర్వర్తిస్తున్నారని, ఏజెన్సీలు కూడా ఇందులో ఉంటారని తెలిపారు. అందరికి డ్యూటీ చార్ట్ వేయాలని అన్నారు. వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ముందుగానే అన్ని పనులు పూర్తి చేయాలని, జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రాజెక్ట్స్ వి మోహన్ రావు, డైరెక్టర్ ఆపరేషన్ టి మధుసూదన్, చీఫ్ ఇంజనీర్ కే రాజు చౌహాన్, ములుగు ఎస్ఈ ఆనందం, డీఈ ములుగు పి నాగేశ్వరరావు, డీఈ టెక్నికల్ రాజు, సదానందం, ఈఈ సివిల్ వెంకట్ రామ్, ఏడీఈలు రాజేష్, వేణుగోపాల్, సందీప్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు .




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915